

చెరువులో పడి ఇద్దరు మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట (కిర్లంపూడి)

చేపలు పడుతూ ఇద్దరు వ్యక్తులు ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతి చెందారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి కృష్ణాజిల్లాకు చెందిన చేపల వేట వృత్తిదారులు 60 మంది వచ్చారు. వారు స్థానికంగా ఉన్న దుస్తాం చెరువులో చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం వీరిలో తిరుమాని సత్యనారాయణ(41), బసవని సత్యనారాయణ(55) చెరువులో చేపల వేటకు వెళ్లారు. ప్రమాద వశాత్తూ చెరువులో పడి గల్లంతయ్యారు. వెంటనే తోటి వృత్తిదారులు చెరువులో గాలించి వారిని వెలికి తీశారు. అప్పటికే వారు మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కిర్లంపూడి ఎస్ఐ టి.తిరుపతిరావు తెలిపారు.



యు.కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

జిఓ1 రద్దు కోరుతూ ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీవో-1 తక్షణం రద్దు చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిరసన జరిగింది. స్థానిక సంత చెరువు సెంటర్ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మాజీ మేయర్ సుంకర పావని, తెలుగు మహిళలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీకి వస్తున్న జన ఆదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎప్పుడో బ్రిటిష్ నాటి కాలం చెల్లిన పోలీస్ చట్టాలను బయటకు తీసి అర్ధరాత్రి చీకటి జీవోలు జారీ చేస్తున్నారన్నారు. దీనిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యు. కొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ వన్ రద్దు చేయాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి. అప్పారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికా రంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడుతున్నారని అన్నారు నిరసన కారులను గొంతునొక్కే ఈజీఓను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐ టీయూ మండల కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్ షో లను, సభలను నిషేదించడం దుర్మార్గమని అన్నారు అనంతరం ఏఐసీసీ మెంబెర్ ఒలేటి రాయభాస్కర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు కె.నాగేశ్వరావు, సిహెచ్. నారాయణరెడ్డి, వి.గంగాధర్, జీ. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పావని ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి మహిళలు

అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కాకినాడ జిల్లా పరిధిలో పనిచేస్తున్న స్వయం సహాయక సంఘాలు, గోదావరి మహా సమాఖ్యలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధిని సాధించాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల పిలుపునిచ్చారు. సామర్లకోట జిల్లా మహిళా సాధికార సంస్థ అయిన టిటిడిసిలో శనివారం జరిగిన కాకినాడ జిల్లా సమాఖ్య సర్వ సభ్య సమావేశంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా జిల్లాలో మందకోడిగా ఉన్న గ్రూపులు అన్నిటిని గుర్తించి వాటిని బలోపేతం చేయాలన్నారు. దానికిగాను ప్రతి నెల సమాఖ్య సమావేశాలు క్రమంగా నడిపిస్తూ వారిని ప్రోత్సహించాలన్నారు. బ్యాంకు లింకేజీ, మార్కెటింగ్ వంటి సదుపాయాలను సంఘాల సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రూపు రుణాలను పొందడం ద్వారా స్వయం ఉపాధి వైపు పయనించాలన్నారు. తద్వారా సంఘాలు ఆర్థికంగా బలోపేతం చెందే అవకాశాలున్నా యన్నారు. బ్యాంకుల ద్వారా పొందిన రుణాలను సబ్సిడీ పోను తిరిగి చెల్లించాల్సిన మొత్తాన్ని క్రమ పద్ధతిలో చెల్లిస్తూ సంఘాలు మంచి పేరును సంపాదించుకోవాలన్నారు. ప్రతి మండల సమైక్య మీ మీ మండలాల్లో ఉన్న ప్రత్యేకతను గుర్తించి ఆయా రంగాల్లో వ్యాపార యూనిట్లను అనుకూలతను బట్టి ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా కాకినాడ జిల్లా విభజన అనంతరం జిల్లా పరిధిలోనికి వచ్చిన 22 మండలాలతో పాటు నాలుగు మత్స్యకార మండలాలకు సంబం ధించి ఎన్నికైన జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కే శ్రీ రమణి, వికాస పిడి కె లచ్చారావు, డిగ్రీ కళాశాలల ఎండి చాంద్ బాషా, అందరు డిపిఎంలు,ఎపిడి అమ్ములు, జిల్లా సమాఖ్య నాయకులు మండల సమైక్య నాయకులు పాల్గొన్నారు.

అంధుల వసతి గృహానికి స్థలం మంజూరు

ప్రజాశక్తి - కాకినాడ

సాంబమూర్తి నగర్‌లో పభుత్వ అంధుల వసతి గహానికి సంబంధించి కొత్తగా స్థలం కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్టు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. శనివారం స్థానిక ఇందిరా కాలనీలో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమాన్ని కలెక్టర్ కృతికా శుక్లా తనిఖీ చేశారు. వసతి గహం ప్రస్తుత పరిస్థితి, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వసతిగృహం గదులు తదితరాలను కలెక్టరు పరిశీలించి అంధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రభుత్వ బధిరుల పాఠశాల, ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వికలాంగుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రాన్ని, సాంబమూర్తి నగర్ రెవెన్యూ కాలనీలో ఉన్న ప్రభుత్వ బధిరుల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో డీజెబుల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అంధుల ఆశ్రమం, బధిరుల పాఠశాల, బధిరుల బాలికల వసతి గహం, వికలాంగుల శిక్షణ ఉత్పత్తి కేంద్రం తదితరాలను తనిఖీ చేసి అవసరైన సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఇందిరా కాలనీలో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగు తుందని, ఖాళీ స్థలం తక్కువగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి కొత్తగా స్థలం మంజూరు చేస్తామన్నారు. .

అన్నమ్మ చెరువు ఆధునీకీకరణ పనులు వేగవంతానికి చర్యలు

కాకినాడ పట్టణం 24 డివిజన్ ఘాటి సెంటర్ వద్ద ఉన్న అన్నమ్మ చెరువును (బుద్ధ విహార్ పార్క్) కలెక్టర్ కృతికా శుక్లా మున్సిపల్ కార్పొరేషన్, స్మార్ట్ సిటీ, డీవీఎంసీ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆధునీకరణ పనుల పురోగతిని కలెక్టరు ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ పట్టణం ఘాటి సెంటరులో ఉన్న అన్నమ్మ చెరువు ఆధునికరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంఎల్‌ఎలకు 24వ డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు తాగునీరు సమస్యను పరిష్కరించాలని కోరడంతో ఇక్కడ ఉన్న రెండు వార్డులు ప్రజల తాగునీరు సమస్యలను పరిష్కరించే విధంగా మంచినీటి ట్యాంకును మంజూరు చేసినట్టు తెలిపారు. రానున్న 12 నెలలలో మంచి నీటి ట్యాంకు నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రజలకు తాగునీరు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఇటీవల జరిగిన డీవిఎంసీ కమిటీ (జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ) సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి అన్నమ్మ చెరువుకు దగ్గర్లో మద్యం షాపులు ఉండటంతో మద్యం సేవించేందుకు పార్క్ లోపలకి వస్తున్నారని ఇక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వాచ్మెన్ ఏర్పాటు చేస్తున్నట్ట కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు.

తొలుత ఘాటి సెంటర్లో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు కలెక్టరు కృతికా శుక్లా డీవీఎంసీ కమిటి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పర్యటనలో కలెక్టర్ వెంట వికలాంగుల సహాయ సంచాలకులు ఎ.కామరాజు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్.నాగ నరసింహారావు, స్మార్ట్ సిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎంహెచ్ఒ డాక్టర్ కె.పథ్వి చరణ్, జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం మాష్టారు, బండి వీరలింగేశ్వరరావు, కాకినాడ పట్టణ తహశీల్దార్ పివి.సీతాపతి రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో గ్రూప్-1 కంట్రోల్ రూం

జిల్లాలో జనవరి 8వ తేదీ, ఆదివారం ఏపీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమ్స్ జరగనున్న నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నట్లు కలెక్టర్ కృతికా శుక్లా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సందేహాలేవైనా ఉంటే కంట్రోల్ రూం నంబర్ల (9849903916, 8184838068)కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గండేపల్లి మండలం, సూరంపాలెంలోని ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణంలో ఏడు కేంద్రాల్లో పరీక్ష జరగనున్నట్లు వెల్లడించారు. మొత్తం 4,782 అభ్యర్థులు ప్రశాంత వాతావ రణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.



ప్రభుత్వ అంధుల ఆశ్రమాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ .... సామర్లకోటలో సమాఖ్య నూతన కమిటీని అభినందిస్తున్న కలెక్టరు క్రతికా శుక్లా

రూ. 7.41 లక్షల విలువైన సరుకు జప్తు

ప్రజాశక్తి - కాకినాడ

పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా, రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6ఏ కింద ఏడు కేసులను విచారించి, సీజ్ చేసిన సుమారు రూ. 7,41,031 విలువైన సరుకును ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఓ ప్రకటనలో తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహన యజమానికి రూ. 23 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. పీడీఎస్ బియ్యాన్ని కార్డుదారుల నుంచి కొనుగోలు చేసి అక్రమ రవాణాకు పాల్పడిన పది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.


మంత్రి అప్పలరాజుకు జ్ఞాపికను అందజేస్తున్న ఇఒ మూర్తి

సత్యదేవుని దర్శించుకున్న మంత్రి సిదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - అన్నవరం

రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ, మత్స్య శాఖ మాత్యులు సిదిరి అప్పలరాజు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కొండపైకి విచ్చేశారు. శనివారం విచ్చేసిన మంత్రికి దేవస్థానం అధికారులు ఆలయ లాంఛనాలు నిర్వహించారు. అనంతరం మంత్రి స్వామివారిని దర్శించుకు న్నారు. మంత్రికి వేద ఆశీస్సులు నిర్వహించారు. దేవస్థానం ఈఓ మూర్తి మంత్రి అప్పలరాజుకి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. పి.ఆర్.ఓ డి.వి.ఎస్ కృష్ణారావు ఆలయ అధికారులు పాల్గొన్నారు.


కేసును విచారిస్తున్న ట్రిబ్యునల్ సభ్యులు

తల్లికే ఆస్తి

తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ తీర్పు

ప్రజాశక్తి - పెద్దాపురం

శంఖవరం మండలం సీతయ్యమ్మ పేటకు చెందిన ఉగ్గిరాల గౌరమ్మకు ఆమె తండ్రి రాసిన వీలునామా ఆస్తి ఆమెకే చెందుతుందని శనివారం పెద్దాపురం డివిజనల్ మెజిస్ట్రేట్, ఆర్‌డిఒ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది. పెద్దాపురం డివిజన్ శంకవరం మండలం సీతయ్యమ్మ పేటకు చెందిన ఉగ్గిరాల గౌరమ్మ తన తండ్రి తనకు వీలునామా రాసిన భూమిని తన కుమారుడు సత్తిబాబు ఫోర్జరీ దాన పట్టా సృష్టించి స్వాధీనం చేసుకుంటున్నాడని ఆమె పెద్దాపురం ఆర్‌డిఒ కోర్టులో ఫిర్యాదు చేసింది. దీనిపై శనివారం తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ ఇద్దరి డాక్యుమెంట్లు పరిశీలించి, ఆమె కొడుకు సత్తిబాబు పత్రాలు ఫోర్జరీగా గుర్తించారు. దీనిపై గౌరమ్మకు ఆమె తండ్రి రాసిన వీలునామా ప్రకారం ఆస్తి ఆమెకే చెందుతుందని తీర్పు చెప్పారు. సమావేశంలో కౌన్సిలింగ్ అధికారి భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి పోటీలు

కబడ్డీ పోటీల విజేత తుని

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు రోజులపాటు జరిగిన కబడ్డీ పోటీలు శుక్రవారం రాత్రి చివరి రోజు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. ఫైనల్ కు తుని టీము, సామర్ల కోట టీమ్ చేరుకున్నాయి. ఆ రెండు టీముల మధ్య ఉత్కంఠ భరితంగా పోటీ జరిగింది. ఈ కబడ్డీ పోటీల్లో తుని టీం విజేతగా నిలిచింది. తుని టీము మొదటి స్థానం కైవసం చేసుకోగా, రెండవ స్థానం సామర్లకోట టీం కైవసం చేసుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మెమెంటోతో పాటు, రూ.20 వేలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మండలంలో ఈరోజు నుంచే జరుగుతున్నట్లుగా ఈ వాతావరణం ఉందని ముందుగా భోగిమంటవేసి, కబడ్డీ పోటీలు జరుగుతున్న తీరు, మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. కార్యక్రమంలో బహుమతులు స్పాన్సర్ చేసిన జడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబును, పోకల సుబ్బారావును, మద్దిపట్ల రామకృష్ణ ను, సానిపిని తారకాలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, మండల పార్టీ అధ్యక్షులు కందుల చిట్టిబాబు, అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, ఓబిన్నివీరబాబు, పల్లపు విష్ణు చక్రం, పాము సూరిబాబు,చదలవాడ బాబీ, దోమల గంగాధర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

తలపంటి పేటలో క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి,అన్నవరం(తొండంగి)

తొండంగి మండలం, తలపంటిపేటలో సంక్రాంతి పండగను పురస్కరించ ుకుని, తలపంటిపేట యువత ఆధ్వర్యంలో, జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను కాకినాడ సెజ్ ప్రాంతంలో శనివారం గ్రామ సర్పంచ్ వై.ఉమారేవతి రాజబాబు ప్రారంభించారు. ఈ పోటీలకు 'అరబిందో ఇన్ఫ్రా -కాకినాడ సెజ్' సంస్థ "తలపంటిపేట క్రికెట్ పోటీలను"స్పాన్సర్ చేస్తోంది. ఈ సంవత్సరం నిర్వహించే టోర్నమెంటు పోటీల్లో కాకినాడతో పాటుగా జిల్లాలోని పిఠాపురం, తుని, శంఖవరం నియోజకవర్గాలకు చెందిన సుమారు 80 క్రికెట్ టీములు పాల్గొంటున్నాయి. ఇందులో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లోని టీములకు అవార్డులతో పాటు ప్లేయర్ అఫ్ ద టోర్నమెంట్ అవార్డు, పతి మ్యాచ్‌లో బెస్ట్ ప్లేయర్ అవార్డులు కూడా అందజేస్తారు. ఈ క్రికెట్ పోటీలు 15 రోజులపాటు నిర్వహించాలని టోర్నమెంట్ నిర్వాహకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కొత్త పెరుమాళ్ళపురం, సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపటిసిలు పాల్గొన్నారు.


కాజులూరులో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొదన్న డిఎస్‌పి మురళీకృష్ణారెడ్డి

సంప్రదాయాలను మరువొద్దు

ప్రజాశక్తి - కాజులూరు

సంస్కృతి... సంప్రదాయాలను మరువ రాదని కాకినాడ డిఎస్‌పి మురళీ కృష్ణారెడ్డి అన్నారు. గొల్లపాలెం జడ్‌పి పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సచివాలయ మహిళా పోలీసులు అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలు, మట్టి కుండల్లో సంప్రదాయ పిండి వంటలు, బొమ్మల కొలువు, సంప్రదాయ క్రీడలు, సంపూర్ణ పోషణ స్టాళ్లను పరిశీలించి అభినందించారు. భోగిమంట వెలిగించి చిన్నారులకు భోగి పళ్ల పోశారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నీ విజేతలకు ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, కాకినాడ రూరల్ సిఐ శ్రీనివాస్, గొల్లపాలెం ఎస్ఐ తులసీరామ్, బిసి సెల్ కన్వీనర్ గుబ్బల యేసు రాజు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సహకార సంఘాల అధ్యక్షులు, హెచ్‌ఎంలు, వ్యాయామ ఉపాధ్యాయులు స్థానిక నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ

ప్రజాశక్తి - పెద్దాపురం

సంక్రాంతి సాంప్రదాయ క్రీడల ప్రోత్సాహ కార్యక్రమాలలో భాగంగా శనివారం పెద్దాపురం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక 24వ వార్డు నాగమ్మపేటలో నిర్వహించిన మహిళలకు ముగ్గుల పోటీని మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, అవార్డు కౌన్సిలర్ పేరిశెట్టి అంబికలు ప్రారంభించారు. ఈ పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రకాల ముగ్గు లలో తమ నైపుణ్యతను ప్రదర్శించారు. కార్యక్రమంలో సీఐ షేక్ అబ్దుల్ నబీ, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

సంప్రదాయ క్రీడలే ముద్దు

ప్రజాశక్తి-కరప


గ్రామాల్లోని సాంప్రదాయ క్రీడలే ముద్దని జూద క్రీడలు నిర్వహించడం, ఆడటం చట్టరీత్యా నేరమని కరప ఎస్సై ఎన్ రామకష్ణ అన్నారు. శనివారం పాతర్ల గడ్డ గ్రామంలో కాకినాడ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు కాకినాడ సబ్ డివిజన్ ,రూరల్ సర్కిల్ అధికారి ఆధ్వర్యంలో గ్రామంలో పోలీసు నిర్వహిం చిన సాంప్రదాయ సంక్రాంతి కార్యక్రమాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వ హించారు. అనంతరం ఈ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజే శారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ దినాల్లో ఎటువంటి జూదాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పోషణ ఆహార కిట్లను గర్భిణులకు అందజేస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ క్లబ్ ప్రతినిధులు

గర్భిణులకు రిలయన్స్ పోషకాహార కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ

రిలయన్స్ ఇండస్ట్రీస్ తమ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీ భవన్‌లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్యం మీద అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ కలెక్టర్ ప్రకర్ జైన్ గర్భిణులకు ఆరోగ్య జాగ్రత్తలను వివరిస్తూ అంగన్‌వాడీ కేంద్రలలో అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తీసుకుని ఆరోగ్య వంతమైన శిశువులకు జన్మనివ్వలన్నారు. ఐసిడిఎస్ పిడి ప్రవీణ గర్భిణులకు బాలింతలకు ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమా లను వివరించారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ పోషణ ఆహార ప్యాకెట్లను వారికి అందజేశారు. కార్యక్రమంలో తాళ్లరేవు సిడిపిఒ మాధవి సత్య, రిలయన్స్ ఇండస్ట్రీస్ పిఐసిహెడ్ టి.విశ్వనాథ్, సిఎస్ఆర్ హెడ్ సుబ్రహ్మణ్యం, రిలయన్స్ ఇండస్ట్రీస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.


మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జగ్గంపేట యుటిఎఫ్ శాఖ

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట యుటి ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కుటుంబ సంక్షేమ డైరెక్టర్ పివి సత్యనారాయణ గౌరవ అధ్యక్షులుగా, ముఖ్య అతిథిగా ఎంఈఓ స్వామి మాట్లాడుతూ పూలే సేవలు మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శం కావాలన్నారు ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. జగ్గంపేట యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు జి.వెంకటేశ్వర్రావు, అసోసియేట్ అధ్యక్షులు దుర్గాభవాని, పలువురు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి వేణును కలసిన బిసి అయ్యరక కార్పొరేషన్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విజయవాడలో శనివారం రాష్ట్ర బిసి వెల్ఫేర్, పబ్లిక్ రిలేషన్స్, ఇన్ఫర్మేషన్ అండ్ సినిమాటోగ్రఫి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను సామర్లకోటకు చెందిన రాష్ట్ర బిసి అయ్యరక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ దంపతులు కలిశారు. శనివారం విజయవాడలో 56 బిసి కార్పొరేషన్‌ల చైర్మన్‌ల సమావేశం అనంతరం మంత్రి వేణుగోపాలకృష్ణను ఆవాల దంపతులు కలసి మంత్రిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.


మంత్రి వేణును సత్కరిస్తున్న అయ్యరక కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాజేశ్వరి లక్ష్మీనారాయణ దంపతులు

కార్టూ'నిజం'



తాళ్లరేవులో 11,431 మందికి పింఛన్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలంలో 11,431 మందికి ఒక్కొక్కరికి రూ. 2,750 చొప్పున రూ. 3.47కోట్లు పింఛన్లు అందిస్తున్నామని ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంఓ ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన జరిగిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన 440 మందికి పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైసిపి నాయకులు కుడుపూడి శివన్నారాయణ, కాదా గోవింద కుమార్, రాయుడు గంగాధర్, ఎంపిడిఒ ఎం.అనుపమ, ఇఒపిఆర్‌డి విజెవి.రమణ, సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణసుహాసినిదేవి, ఎంపిటిసి సభ్యులు ఆర్.ముత్యాలు, ఎన్.శ్రీదేవి, చిట్టూరి లలితపద్మ, వైస్ ఎంపిపిలు దూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి లలిత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు, ఎపిటిఐ సౌత్ రీజియన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వెంకటరమణ అన్నారు. 21మంది డాక్టర్ అఫ్ ఫార్మసీ, బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ, మాస్టర్ అఫ్ ఫార్మసీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను ఆయన అందజేశారు. ముఖ్య అతిథులుగా సూర్య గ్లోబల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బిహెచ్‌పిస్ వీర్రాజు హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వ హించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దున్నా జనార్ధనరావు, సెక్రటరీ పి.కనకరాజు, డైరెక్టర్లు చిట్టూరి కల్కిమూర్తి, ప్రగాళ్లపాటి నాగమణి, దున్నా ఉమ, చిట్టూరి అశోక్ కుమార్, ప్రిన్సిపల్ భవాని, ఎఒ మాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో ఆదిత్య విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - కాకినాడ

బెంగళూరుకు చెందిన ప్రముఖ సిఎంఎం లెవెల్-5 సాఫ్ట్‌వేర్ కంపెనీ డెలాయిట్ సంస్థ యాజమాన్యం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు బికాం విద్యార్థులు ఎంపికయ్యారని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. బికాం డిగ్రీ అర్హతతో ఎంపికైన విద్యార్థులకు రూ.4,23,500 వార్షిక వేతనంగా అందిస్తామని డెలాయిట్ ఆడిట్ క్యాంపస్ ప్రతినిధులు తెలియజేశారు. డెలాయిట్‌లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు వాకాడ సతీష్, పైలా హైందవి, ఎస్.చక్రధర్ టి.అరుణలను డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా ఆదిత్య యాజమాన్యానికి, ప్లేస్మెంట్ విభాగానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ విఎస్ఎన్.కుమార్, అధ్యాపకులు, సహచర విద్యార్థులు అభినందించారు.

ఈట్ స్ట్రీట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ పి ఆర్ కళాశాల సమీపంలోని ఈట్ స్ట్రీట్ వల్ల ఉత్పత్తి అయ్యే చెత్త, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు పారిశుధ్య సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన ఈట్ స్ట్రీట్ ప్రాంతంలో పర్యటించారు. డస్ట్‌బిన్‌లు చాలక రోడ్డు పక్కన చెత్తను, వ్యర్థాలను వేయడాన్ని గుర్తించారు. ఆ ప్రాంతంలో మరో కంపాక్టర్ బిన్ ఏర్పాటు చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు. ఆయా దుకాణ యజమానులు చెత్తను రోడ్లపైన వేయకుండా ప్రత్యేకంగా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వాటిని పారిశుధ్య సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.



దీక్షల్లో కూర్చున్న ఎంఎల్ఎ అశోక్, మద్దతుదారులు

కొనసాగుతున్న ఎంఎల్ఎ గొల్లపల్లి నిరవధిక దీక్ష

- ప్రశాంతంగా యానాం బంద్...

ప్రజాశక్తి -యానాం

యానాం ప్రజల సమస్యల పరిష్కారం కోరుతూ యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చేపట్టిన నిరవధిక ధీక్ష రెండవ రోజైన శనివారం కూడా కొనసాగింది. ఆయనకు మద్దతుగా అధికసంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దీక్షలో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన పలువురు నాయకులు, దీక్షా శిబిరంలో ఎమ్మెల్యే గొల్లపల్లిని కలిసి తమ సంఘీభావం తెలిపారు. ప్రధానంగా ఏపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జనసేన పార్టీ వీరమహిళ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ మానస, తాళ్లరేవు మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు టిళ్లపూడి నాగేశ్వరరావు తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, గొల్లపల్లికి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గొల్లపల్లి సూచించిన న్యాయమైన డిమాండ్లను పుదుచ్చేరి ప్రభుత్వం పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండవరోజు ధీక్ష ను ఉద్దేశించి ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం తాను పేర్కొన్న సమస్యలను పరిష్కరించేవరకూ ధీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని అయితే ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. గొల్లపల్లి అభిమాన సంఘం ఇచ్చిన పిలుపు మేరకు బంద్ యానాంలో ప్రశాంతంగా జరిగింది. వ్యాపారస్థులు, పలు సంస్థలు స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. యానాం ఎస్పి రఘునాయగం, సీఐ గూటం శివగణేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



బాలలు తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న అదనపు జూనియర్ సివిల్ జడ్జి హర్షవర్ధన్

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పూర్తిస్థాయిలో న్యాయం పొందగలుగుతారని అదనపు జూనియర్ సివిల్ జడ్జి హర్షవర్ధన్ విద్యార్థులకు సూచించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వై.వెన్నయ్య నాయుడు ఆదేశాల మేరకు శనివారం పెద్దాపురం మండలం పులిమేరులోని శాంతివర్ధన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి విద్యార్థులకు పలు చట్టాలపై వివరించారు. అనంతరం పాఠశాల గదులను, పాఠశాల పరిసరాలను, విద్యార్థులు రూపొందించిన వివిధ వస్తువులను పరిశీలించారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు అవసరమైన ప్రత్యేక విద్యను బోధించడంతోపాటు వారి జీవనోపాధికి ఉపయోగపడే పలు రకాల క్రాఫ్ట్ నైపుణ్యంతో తయారు చేసేలా వారిని తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. అనంతరం లూయి బ్రెయిలీ జన్మదినం పురస్కరించుకుని అంధ విద్యార్థులకు స్టిక్ల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కరుదుల వెంకటరావు, ఎ.ప్రభాకర్, మడికి రాంబాబు, ఆర్ కామేశ్వరరావు, ఎస్ విశాలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, కె నానిబాబు, పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, ప్రిన్సిపాల్ ఆర్.సత్యవేణి, ఎ.ఎ. వేణుగోపాల్, ఎంఎల్ఎస్‌సి స్టాఫ్ శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంక్ లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించే దిశగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు కోరారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. శానిటరి, ఎమినిటి, ప్లానింగ్ సెక్రటరీలతోపాటు పలువురు ఏఈలు, శానిటరి ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీసీ నాగనరసింహారావు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ దేశవ్యాప్త పోటీలో గత ఏడాది 101వ ర్యాంక్ సాధించామని, ఈ ఏడాది మరింత మెరుగైన ర్యాంక్ వచ్చేలా పని చేయా లన్నారు. ఇందుకోసం ప్రజారోగ్య, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలను అందించడంతోపాటు, క్లీన్ కాకినాడగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఈ మాధవీ, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ ఫద్వీచరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

చెముడులంకలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంకలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండారు సత్యానందరావు పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం సాయంత్రం ఆపార్టీ శ్రేణులు నిర్వహించారు.



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ర్యాలీగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు నాగిరెడ్డి వెంకటరత్నం, ఈదల సత్తిబాబు, కొత్తపల్లి రాంబాబు, దవులూరి శ్రీను, శిరంగుల సతీష్, పాలూరి వీరన్న, ఎర్రంశెట్టి శివ, షేక్ సువాన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** గ్రామ పంచాయతీ పరిధిలోని కంచువారి పేట, వెంకమ్మ చెరువు, రామాలయం వీధి తదితర గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమం లో ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు హాజరయ్యారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్య లు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, చేకూరిరాజా, విత్తనాల బుజ్జి, కముజు లక్ష్మీ రమణారావు, జనిపల్లి సోమన్న, బీర అంబేద్కర్, జొన్నాడ రాజా రావు, పిఎస్ఎన్.రాజు తదితర టిడిపి నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

రక్తహీనతపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారుల



మాట్లాడుతున్న సర్పంచ్ విజయలక్ష్మి

ఆధ్వర్యంలో రక్తహీనతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు రక్తహీనతకు గురికాకుండా ఆహారంతో ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం నుంచి అందే వైఎస్ఆర్ పోషణ కిట్లు ఒక పూట భోజనం గుడ్లు పాలు మొదలగునవి సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్తహీనత రాకుండా కిశోర బాలికల దశ నుంచే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వారానికి ఒక ఐరన్ మాత్ర వేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, పాలకవర్గ సభ్యులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వై. విజయభారతి, అంగనవాడీ టీచర్లు, హెల్త్ అసిస్టెంట్ బ్రహ్మానందం, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎం ఆశా వర్కర్లు, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



చెలరేగిన జిఒ 1.. మంటలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

సభలు, సమావేశాలు, రోడ్‌షోలపై నిర్బంధాన్ని విధిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 1పై విపక్షాలు భగ్గుమంటున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ఈ జిఒపై వామపక్షాలు భగ్గుమంటున్నాయి. ప్రతిపక్ష పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనుమతులను మరింత కఠినతరం చేస్తూ ఇచ్చిన జిఒ రాజ్యాంగ విరుద్ధమంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ జిఒపై అధికార పార్టీ చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవని ప్రజాస్వామ్య వాదులు మండిపడుతున్నారు. మరో వైపు ఈ జిఒ విడుదలైన రోజునే రాజమహేంద్రవరంలో ముఖ్యమంత్రి పర్యటన జరగడం పలు విమర్శలకు దారి తీసింది. ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సహకారంతో అణచివేసేందుకు ప్రయత్నాలు చేయడం తెలిసిందే. తాజాగా గత వారంలో భీమరవంలో జరిగిన సిఐటియు రాష్ట్ర మహాసభలకు సైతం జిల్లా నుంచి సిఐటియు ప్రతినిధులు వెళ్లకూడదంటూ పోలీసులు షరతులు విధించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు సభలో జరిగిన ప్రమాదాలను సాకుగా చూపిస్తూ విడుదల చేసిన జిఒపై రాజకీయ ప్రముఖులంతా ముక్తకంఠంతో ఖండించారు. సిపిఎం, సిపిఐ, ఇతరవామపక్షాలు ఐక్యమై జిఒ ప్రతులను దహనం చేసి నిరసనను తెలియజేశాయి.

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన జిల్లా ప్రజలను నిరాశ పర్చింది. వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలతీ నెల 3న సభ నిర్వహించిన విషయం విధితమే. ప్రజలను సభకు తరలించేందుకు స్థానిక నాయకులు చెమటోడ్చారు. ఇదిలా ఉండగా ఈ సభ కోసం ఆర్‌టిసి బస్సులు వినియోగించడం, రాజమహేంద్రవరంలో సాయంత్రం వరకూ ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో రోజు వారీ ప్రయాణికులు, నగర వాసులకు ఇబ్బందులు తప్పలేదు. ఈ కార్యక్రమంలో ముఖ్యంత్రి ప్రసంగం ఆద్యంతం ఆత్మస్తుతి- పరనిందకే పరిమితమైంది. తమ పార్టీ చేపడుతున్న కార్యక్ర మాలను వల్లె వేయడంతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి అధినేత నారా చంద్రబాబుపై విమర్శల వర్షం కురిపించారు. ఈ సభను విజయవంతం చేసేందుకు జిల్లాలోని వైసిపి నాయకులతో పాటు, అధికారులు సైతం మమేకవటం పలు విమర్శలకు దారి తీసింది. అధికార పార్టీ కార్యకర్తల్లా పని చేశారనే ఆరోపణలు మూటగట్టుకున్నారు. మరో వైపు ఉమ్మడి జిల్లాల దీర్ఘకాలికంగా అనేక అభివృద్ధి పనులు నిధులు లేక పురోగతి కరువైంది. జిల్లాల పునర్విబజన అనంతరం కొన్ని శాఖలకు కేటాయించిన కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేవు. దీంతో ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో సానుకూల ప్రకటన చేస్తారని అంతా ఆశించారు. ఆ ఆశలన్నీ అడియాశలు చేసేలా ముఖ్యమంత్రి పర్యటన ముగిసింది.

పండుగ ప్రయాణం మరింత ప్రియం

సందట్లో సడేమియా అన్నట్టుగా పండుగల రద్దీ పేరుతో ప్రయివేటు బస్ ట్రావెల్స్ టికెట్ల ధరలు అమాంతంగా పెంచేయటంతో ప్రయాణికుల్లో ఆందోళన వ్యక్తవమవుతోంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు జిల్లాకు తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపించడం పరిపాటి. అయితే ప్రజల అవసరాన్ని అవకాశంగా మార్చుకునేందుకు అడ్డగోలు వసూళ్లకు ప్రయివేటు ఆపరేటర్లు తెరలేపారు. ఈ నేపథ్యంలో నలుగురు సభ్యులున్న ఓ కుటుంబం హైద్రాబాద్ నుంచి జిల్లాకు వచ్చేందుకు అక్షరాలా రూ.5వేలు అదనపు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకుని ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైంది. యితే పండుగ నేపథ్యంలో ఎపిఎస్ ఆర్‌టిసి స్పెషల్ బస్సులు అందుబాటు లోకి తెచ్చింది. ప్రతి ఏటా 50 శాతం అదనపు ఛార్జీ వసూళ చేస్తున్న విషయం విధితమే. ఈ ఏడాది సాధారణ ఛార్జీలనే అమలు చేయటంతో ప్రయాణికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ రంగ ప్రాధాన్యతకు ఆర్‌టిసి దర్పణం పట్టింది.

కోడి పందేలకు బరులు సిద్ధం

జూదాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఓ పక్క పోలీసు శాఖ ప్రకటనలు గుప్పిస్తున్నా... జూదరులు మాత్రం వారి పని చేసుకుంటూ పోతున్నారు. కోనసీమలో ఇప్పటికే కోడి పందేలకు బరులను సిద్ధం చేసే పనిలో వారు నిమగ్నమయ్యారు. గతంలో నిర్వహించిన ప్రాంతాల్లో కాకుండా కొత్త ప్రాంతాలను బరుల కోసం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల పొలాలను చదును చేసిన దాఖలాలు కనిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల బరుల నిర్వహణకు వేలం పాటలు సైతం ఊపందుకున్నారు. ఇందులో అధికార పార్టీకి చెందిన రాజకీయ పెద్దలే కీలకంగా పనిచేస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. వీటిని ఏ మేరకు అధికారులు అడ్డుకుంటారో చూడాల్సి ఉంది.

కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - యానాం

రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్ యానాం బీచ్ రోడ్‌లో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి గుడే దుర్గాప్రసాద్ ప్రతినిధిగా హాజరయ్యి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రుంగ్త ఇరిగేషన్ లిమిటెడ్ యానాం ఆదవిపాలెం ఉన్న పరిశ్రమలో సుమారు 100 మంది వరకు పనిచేస్తున్నారు. 20 ఏళ్ల సర్వీస్ ఉన్నప్పటికీ కార్మికుల జీతాలు మాత్రం అంతంతమాత్రంగానే ఇస్తున్నారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్, డీజిల్, గ్యాస్, నూనె, పప్పు, చింతపండు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్నాయి. ఇవి కాక విద్య, వైద్యం సామాన్య ప్రజానీకానికి అందనంత ఎత్తులో ఉండటం వలన కార్మికుల పిల్లలకు మెరుగైన వైద్యం, విద్య అందించలేని పరిస్థితి. కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని చెప్పినప్పటికీ అమలు కావడం లేదు. 2017 సంవత్సరం నుండి ఇంక్రిమెంట్, బోనస్ కార్మికులకు తగ్గించి ఇస్తున్నారు. ఒకపక్క విపరీతంగా ధరలు పెరుగుతుంటే ఇంక్రిమెంట్ బోనస్ పెంచవలసింది పోయి తగ్గించి ఇవ్వడం బాధాకరమని అన్నారు.. 2020 కరోనా సమయంలో ఎవరింటికి వాళ్లు పరిమితమై ఉన్న పరిస్థితిలో రుంగ్త పరిశ్రమ కార్మికులందరూ ఫ్యాక్టరీలో పని చేసి ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం కష్టి చేశారన్నారు. ఫ్యాక్టరీ బాగుంటే కార్మికుల జీవితాలు బాగుంటాయని ఈరోజు కాకపోయినా రేపు అయిన జీతాలు పెరుగుతాయి, కనీస అవసరాలు తీరుతాయని



సమావేశంలో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

ఉద్దేశంతో కష్టాన్ని ఇష్టంగా మార్చుకుని కార్మికులు పని చేస్తుంటే యాజమాన్యం కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో నూతనంగా జాయిన్ అయిన కార్మికుల వద్ద నుండి రూ.పది వేలు ముందస్తు కట్టించుకుని మూడు సంవత్సరాల వరకు ఆ కార్మికుడికి ఎటువంటి బెనిఫిట్స్ లేకుండా యాజమాన్యం తొత్తులుగా పని చేయించుకుని ఈ మూడు సంవత్సరాల్లో ఆ కార్మికుడికి ఏం జరిగినా ఫ్యాక్టరీ యాజమాన్యం పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. యువకులంతా సమైక్యంగా కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలన్నారు. పోరాడే కార్మికులకు సీఐటీయూ అండగా ఉట్టుంటున్నారు. సమావేశంలో సిహెచ్‌వివిఎస్ సూర్యనారాయణ, యు.నాగేశ్వర రావు, ఐ. మధుబాబు, ఎస్.మనోజ్ కుమార్, ఎస్ సోమరాజు, పి శ్రీనివాసరావు, వీ. రాజశేఖర్, కె.దొరబాబు, కె.గణేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రవర్తనపై నిఘా ఉంచండి

ప్రజాశక్తి- రౌతులపూడి

ప్రతి విద్యార్థి నైతిక విలువలతో ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేసేలా కళాశాలలో అధ్యాపకులు కృషి చేయాలని ప్రతిపాడు సిఐ కిషోర్ బాబు అన్నారు మండల కేంద్రమైన రౌతులపూడి వివేక జూనియర్ కళాశాలలో అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులతో శనివారం సమావేశమయ్యారు ఏ ఆసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులు కాకుండా చైతన్య పరచాలన్నారు ర్యాగింగ్‌కు పాల్పడడం వ్యసనాల బారిన పడటం వంటి చర్యలకు దూరంగా ఉండేలా చూడాలని పిలుపునిచ్చారు. ప్రవర్తన సరిగ్గా లేని విద్యార్థులను గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.

నాటికల పోటీలను జయప్రదం చేయండి

- జడ్‌పి డిప్యూటీ సిఈఓ రమణారెడ్డి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి(దివిలి) గ్రామంలో ఈ నెల 24 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల చతుర్థ నాటికల పోటీలను విజయ వంతం చేయాలని జడ్‌పి డిప్యూటీ సీఈవో రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్నేహ నాటక పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవో ఛాంబర్ వద్ద పరిషత్ అధ్యక్షుడు జి.రాజు ఆధ్వర్యంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిషత్ అధ్యక్షుడు మాట్లాడుతూ సంక్రాంతి పురస్కరించుకుని ప్రతి ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎనిమిది మంది పరిషత్ సంస్థలు ఈ పోటీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, చంద్రమాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No. 18/2022

పిటీషన్:
1) గనపురెడ్డి అన్నపూర్ణ
2) సూర్యకాంతం రమాదేవి
3) గౌతు అనంత లక్ష్మి
4) మదాల జ్యోతి భవాని
...పిటీషనర్లు

మరియు

ఆంధ్ర బ్యాంకు, Rep. by its బ్రాంచ్ మేనేజరు, సామర్లకోట బ్రాంచ్ సామర్లకోట.
...రెస్పాండెంటు

పై నెంబరు ఎస్.ఓ.పి.లో గోలి అప్పారావు గారి భార్య గోలి లక్ష్మి గారు చనిపోయినందున గోలి లక్ష్మి గారి పేరున ఆంధ్ర బ్యాంకు సామర్లకోటలో ఉన్న FDRలు పొందు నిమిత్తం సక్సెషన్ సర్టిఫికెట్ మొదటి పిటీషనర్ అయిన గనపురెడ్డి అన్నపూర్ణ గారి పేరున ఇప్పించవలసిందిగా కోరుతూ పై కోర్టులో దాఖలు చేయడమైనది. సదరు పై పిటీషనుకు ఎవ్వరికైనను అభ్యంతరం ఉన్న ఎడల ది. 18-01-2023వ తేదీన ఉదయం గం|| 10:30 ని||లకు పై కోర్టు వారి యందు తెలియ పర్చుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

సిరుసుపల్లి రామనాగలక్ష్మి
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 94403 04272

రహదారికి మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు ఆర్ అండ్ బి రహదారికి మరమ్మతులు చేపట్టాలని తాళ్ళరేవు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. తాళ్లరేవు చెరువుగట్టు సెంటర్లో మెయిన్ రోడ్డు, సినిమా హాల్ సెంటర్‌లో మెయిన్ రోడ్డు, కోరంగి పంచాయతీ సీతారాంపురం అంబేద్కర్ విగ్రహం వద్ద, ప్రతాప్ నగర్ సెంటర్లో రహదారికి భారీ గుంతలు పడ్డాయన్నారు. దీనివల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, దుప్పి అదృష్టదీపుడు, ఎం.తణుకు రాజు, సిహెచ్. వెంకటలక్ష్మి, బీర వెంకటేశ్వరరావు, తవిటికి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



ఎంఎల్ఎ పొన్నాడతో మాట్లాడుతున్న టేకుమూడి

బోధనలో వినూత్న పద్ధతులు అవసరం

- జెఎన్‌టియు విసి ప్రసాదరాజు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులను అవలంబించాల్సిన ఆవశ్యకత ఉందని జేఎన్టీయూకే ఉపకులపతి జివిఆర్ ప్రసాద్ రాజు సూచించారు.

జెఎన్టియుకె ప్రాంగణంలో ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏపిఎస్సిహెచ్) నేతత్వంలో కామన్వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా సహకారంతో జెఎన్టి యుకె ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ (ఎఫెసి) ఆధ్వర్యంలో 21వ శతాబ్దపు నైపుణ్యాలు, బోధనా పద్ధతులు అనే అంశంపై నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌ఎపి) శనివారంతో ముగిసింది. జెఎన్‌టియుకె సెనేట్ హాలులో శనివారం సాయంత్రం నిర్వహించిన ముగింపోత్సవ కార్యక్ర మానికి ఉపకులపతి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథులుగా రెక్టార్ కెవి. రమణ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఓఎస్‌టి డి.కోటేశ్వరరావులు హాజరయ్యారు. ఎఫ్‌ఎసి డైరెక్టర్ పి.సుబ్బారావు ఛైర్మన్ గాను, ఇంక్యుబేషన్ సెంటర్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇన్చార్జి డైరెక్టర్ కె.వెంకటరెడ్డి కన్వీనర్‌గా, యుసిఇకె ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.పుష్పలత కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగిన ఈ వర్క్ షాప్ ను సద్వినియోగపర్చుకున్న అధ్యాపకులను ఆయన అభినందించారు వర్క్ షాప్ లో పాల్గొన్న అధ్యాపకులకు అతిథులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం రీసోర్స్‌పర్సన్‌గా వ్యవహరించిన బెంగుళూరులోని కామన్వెల్త్ ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఆసియా ప్రతినిధి ఎస్.దినకర్‌రెడ్డిని వీసీ ప్రసాదరాజు, అతిథులు శాలువా, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో జెఎన్టియుకె డైరెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఏపిఎసి సిహెచ్ నుండి ఎల్లారెడ్డి, శ్రీనివాస్, యుసిఇకె విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విజతేలకు బహుమతులు అందజేస్తున్న ప్రవీణ్‌కుమార్

'వికాస్'లో సంక్రాంతి సంబరాలు


ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం వికాస్ ఒకేషనల్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి గొబ్బెమ్మలు పెట్టే లక్ష్మీదేవి పూజ చేశారు. విద్యార్థులంతా ఉల్లాసంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పంచాయతీ ఛైర్మన్ కె.ప్రవీణ్ కుమార్, వైస్ ఛైర్మన్ నారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ ఎ.బుజ్జి దొర, ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు .

భీమేశ్వరుని దర్శించుకున్న ఎస్‌పి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామిని శనివారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. పూజ లు అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.



ఆలయంలో ఎస్‌పి దంపతులు

సుస్థిర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

ప్రజాశక్తి-కాట్రేనికోన

సుస్థిర అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్య ప్రణాళికాధికారి పి. వెంకటేశ్వరులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయములో శనివారం లక్ష్యాల సాధనపై కార్యదర్శులు, ఎఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల అబివృద్ధి అధికారి కె.కామేశ్వరరావు, డివిజినల్ ఉప గణాంకాధికారి ఎ.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుని అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో వృద్ధుని అదృశ్యంపై శనివారం కేసు నమోదైంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలివి.. స్థానిక ఆరో వార్డుకు చెందిన లోకనాదం వీరభద్రరావు గత ఏడాది డిసెంబర్ 14న తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతనికి మద్యం అలవాటు ఉన్న నేపథ్యంలో గతంలోనూ ఇలాగే వెళ్లి తిరిగి వచ్చాడని, అయితే నేటికీ రాకపోవడంతో బంధువులు, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. అతని భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు ఎస్ ఐ కె..అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హక్కుల సాధన కోసం పోరాటం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

దళితులంతా తమ హక్కులు సాధించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా దళితుల జీవన స్థితి గతులలో మార్పులు తీసుకొని వచ్చి వారిని అభివృద్ధి చేయాల్సిన వైసిపి ప్రభుత్వం దళితులకు మాత్రమే కేటాయించిన నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించడం పై న్యాయస్థానం మండిపడడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గు చేట న్నారు. దళితులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దళితుల సత్తా చాటడానికి వారంతా సిద్ధంగా వున్నారని హెచ్చరించారు.

గర్భిణులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంకలో 5వ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు తదితరులుపాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

తలారిమంగ, భర్త: వెంకటేశ్వరరావు, వయస్సు 46 సం||లు, దారవరం, చాగల్లు మండలం గ్రామ కాపురస్తురాలు అయిన నేను 24-12-2022న దారవరం మా ఇంటిదగ్గిర నుండి బండిపై వెళ్ళు చుండగా గ్రామంలో జిరాక్స్ షాపులో జిరాక్సు నిమిత్తం **H1327249** నెంబర్ గల పాస్‌పోర్ట్‌ను తీసుకొని వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున సదరు పాస్‌పోర్ట్ దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు చేర్చటం కానీ ఈ క్రింది ఫోన్ నెంబరుకి చేసినచో మేము వచ్చి తీసుకొనగలము.

డోర్ నెంబర్ 3-8/1, ఆర్.సి.ఎం చర్చి వీధి, దారవరం, చాగల్లు మండలం, పిన్ కోడ్: 534301 తూ||గో|| జిల్లా. సెల్: 77320 74724

IN THE COURT OF THE MVACT CUM XI ADDITIONALCHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.P.No. : 1317 OF 2019

Between:
K.Rajini ....Petitioner
AND
G.Srinivas ....Respondents

To
AVV Ramanaa S/o Narayana,
Aged. Major, Occ.Driver,
R/o 10-1-49/1, Kakinada, Kakinada (Rural) East Godavari, Andhra Pradesh 533004

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name K.Anji in a motor vehicle accident which occurred on 06-04-2019 under the limits of P.S Ibrahimpatnam.

The above case is posted to 25-01-2023 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
K.ANAND REDDY
D.VENKATA RAMANA
Counsels for the petitioner
Flat No.212, Jamuna Towers,
Opp.Yasodha Hospital,
Malakpet, Hyderabad-36

దావా నోటీసు
మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 222/2022

బిట్వీన్:
చింతా వీర్రాఘవరెడ్డి ...వాది
అండ్
వోగిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ...ప్రతివాది

టు: వోగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తండ్రి: లేటు వెంకట రెడ్డి, వయస్సు 61 సం||లు, హిందూ, వ్యాపారం, R/o. డో.నెం. 7-235, శ్రీసత్యనరగ్, అనపర్తి గ్రామం, అనపర్తి మండలం, తూ||గో||జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావా గ్రంధములో మీకు ఎన్నిమార్లు కోర్టు నుండి దావా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకపోవుట చేత ఇందుమూలముగా మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై దావా గ్రంధము మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో **ది.15-02-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. ఆరోజున మీరు ఉదయం గం|| 10:30 ని||లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకోగలరు.** లేని ఎడల దావా మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
కె.ఎం.ఎం.శ్రీనివాస రెడ్డి
అడ్వకేట్, అనపర్తి.
సెల్: 98491 35411

In The Court Of The Hon'ble Principal Junior Civil Judge at Rajamahendravaram, E.G.Dist., A.P
O.S.No. 763 of 2019

Between:
M/s. Paramesu Biotech Private Limited, Paramesu Nagar, Gopalapuram Road, Devarapalli Village, Devarapalli Mandal, W.G.District, Rep by GPA holder, i.e., Sk.Chand Basha, S/o. Jilanee Account Manager of Company.
...Plaintiff
AND
1) M/s. Kaamya Agencies, Rep. by R.Sangeetha, 234, P.N.Palayam Road, Opp. to Corel Ennar Apartments, Ganapathy, Coimbatore-641006, Coimbatore JCJ, Tamilnadu State.
2) R.Sangeetha, C/o. M/s. kaamya Agencies, 234, P.N.Palayam Road, Opp. to Corel Ennar Apartments, Ganapathy, Coimbatore-641006, Coimbatore JCJ, Tamilnadu State.
...Defendants

In the above matter the plaintiff (M/s. Paramesu Biotech Private Limited) filed suit against defendants and defendants are avoiding to receive court summons whenever the court amin was about to serve or whenever summons are sent through R.P. and therefore the defendants are hereby directed to appear before the **Hon'ble Court on 20-01-2023 at 10:30 A.M.** personally or through counsel or otherwise defendants will be set exparte in the suit and the matter will be decided exparte.

P.V.S.K.SOBHANADRI SASTRY
Advocate for Plaintiff,
Rajamahendravaram.
Cell: 98480 67669

In The Court Of The Vth Additional Junior Civil Judge : Kakinada
O.S.No. 797/2021

Between:
Velugubantla Venkata Krishna Bhavani and another
...Plaintiffs
AND
Pantham Hanumantha Rao and others ***...Defendants***

TO:
D-1: Pantham Hanumantha Rao, S/o. Venkata Rao, Hindu, R/o. D.No. 2-76, Irupaka Village, Jaggampeta Mandal.
D-2: Pantham Durga Devi, W/o. Pantham Hanumantha Rao, R/o. D.No.2-76, Irupaka Village, Jaggampeta Mandal.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.19-01-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10:30 ని||లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్ కుమార్ రాజ
అడ్వకేట్స్, కాకినాడ.
సెల్: 94403 23951

In The Court Of The IVth Additional Junior Civil Judge : Kakinada
I.A.No. 649/2022 in O.S.No. 776/2022

Between:
Manjuluri Srinivasu
...Petitioner /Plaintiff
AND
Bhairavavarjjula krishna Veni and another
...Respondants /Defendants

TO:
D-1: Bhairavavarjjula Krishna Veni, W/o. (Late) Bhaskara Venkata Ramachandra Murthy, R/o. D.No. 70-19-B1, Suresh Nagar, RTO Office Road, Beside Kotaiah Kalyana Mandapam, Kakinada-5.
D-2: Bhairavavarjjula Krishna Vamsi, S/o. (Late) Bhaskara Venkata Ramachandra Murthy, R/o. D.No. 70-19-B1, Suresh Nagar, RTO Office Road, Beside Kotaiah Kalyana Mandapam, Kakinada-5.

పై నెంబరు పిటీషను మరియు దావాలో 1వ మరియు 2వ రెస్పాండెంట్లు /ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు /దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-01-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10:30 ని||లకు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.ఎన్.వి.వి.శ్రీరామమూర్తి
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98488 20708